క్లుప్తంగా

అన్ని విధాలా ఆదుకుంటాం: ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని పళ్ల ప్రాంతానికి చెందిన కందుకూర్ పద్మ (35) గురువారం పిడుగు పాటుకు గురై అక్కడిక క్కడే మృతి చెందింది. పొలంలో పత్తి తీసుకొ స్తుండగా ఒక్క సారిగా ఉరుములు, మెరుపు లతో కూడిన భారీ వర్షంతో పాటు పిడుగు పడడంతో పద్మ మరణించింది. విషయం తెలు సుకున్న స్థానిక ఎమ్మెల్యే పర్ణికారెడ్డి వెంటనే మృతురాలి ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుం టామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షుడు సలీం, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు గందే చంద్రకాంత్, మనో హర్ గౌడ్, మల్లేష్ గౌడ్, కోట్ల మధు సుధన్ రెడ్డి, వెంకు గౌడ్, మారుతి, రాజీ రెడ్డి తదిత రులు ఉన్నారు.

దాతలు సహకారం అందించాలి



మరికల్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గజ్జలమ్మదేవి ఆలయానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, కొం డన్న, కుర్మన్న కోరారు. గురువారం ఆలయం కమిటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లా డుతూ నిర్మాణం 50 శాతం పూర్తి అయిందన్నా రు. మిగతా పనులు పూర్తి చేసేందుకు దాతల సహకారం అవసరమన్నారు. దాతలు ముం దుకు వచ్చి విరాళాలు అందిస్తే అన్ని హంగు లతో ఆలయాన్ని నిర్మించి త్వరలోనే ప్రారంభి స్తామన్నారు. కార్యక్రమంలో దుబాయ్ రాము లు, శేఖర్, శ్రీనివాస్, మొగులప్ప, శ్రీనివాసు లు, నర్సిములు, సత్యన్న, రవి పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం విజయవంతం



కోస్గి రూరల్: జిల్లా అంధత్వ నియంత్రణ సం స్థ, కోస్గి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కంటి వైద్యశిబిరం విజయవంతమైందని వైద్యులు భాస్కర్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో నిర్వహిం చిన శిబిరంలో 50 మందిని పరీక్షించగా 30 మందికి కంటిలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వీరిని పాలమూరు జిల్లాలోని రాంరెడ్డి కంటి ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయను న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేందర్‌గౌడ్ , మాజీ అధ్యక్షులు పూర్ణచంద్రయాదవ్ ,ట్రెజరర్ బిజ్జ వెంకట్రా ములు, వెన్న శేఖర్ తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకులపై కేసు కొట్టివేత



నారాయణపేట: బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగూరావు నామాజీతో 13 మంది నాయకులపై నమోదు చేసిన కేసును గురువారం కొడంగల్ జడ్జి కొట్టి వేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి బీజేపీ అభ్యర్థిగా నాగూరావు నామాజీ పోటీ చేశారు. అయితే ప్రచారంలో ఎన్నికల నిబంధనలు అతిక్రమించారని అప్పట్లో అధికా రులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో గురువారం వాదోపవాదాలు విన్న జడ్జి కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు.

విరాళం అందజేత

ఊట్కూర్: మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపనకు గడ్డం ఆశమ్మ రూ.10 వేలు విరాళం అందజేశారు. గురు వారం ఆలయ సభ్యులను కలిసి నగదు అం దించారు. కార్యక్రమంలో మహేశ్‌గౌడ్, అశోక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్‌తో వ్యవసాయం



మండల కేంద్రంలో ఏపుగా పెరిగిన వరి

- అన్నదాతల కోసం ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు
- ఏ సమాచారమైన క్షణాల్లో చేరవేత
- సులువుగా సమస్యల పరిష్కారం

కోస్గి రూరల్: వ్యవసాయ అధికారులు సాంకేతిక తను అందిపుచ్చుకొని రైతులకు బాసటగా నిలుస్తు న్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రతి మండ లంలో ఓ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి తెగుళ్లు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు అలాగే అధిక దిగుబడికి ఎటువంటి వంగడాలు వినియోగించాలి తదితర సమాచారాన్ని అందిస్తు న్నారు. కోస్గి మండలంలో మొత్తం 24 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తుండగా మండలాన్ని కోస్గి, ముశ్రీ ఫా, చంద్రవంచ మూడు క్లస్టర్లుగా విభజించి గ్రూప్స్ ఏర్పాటు చేసినట్లు ఏడీఏ తెలిపారు. ఇందులో ప్రస్తుతం 630 మంది రైతులు ఉండగా వ్యవసాయానికి సంబంధించిన సమాచా రాన్ని అందులో పోస్ట్ చేసున్నట్లు వివరించారు. రైతులకు అందించే సంక్షేమ పథకాలు, వాతావరణ మార్పులు, సాగు పద్ధతులు, రాయితీలు తదితర



వాట్సాప్‌లో వచ్చే పంటల సమాచారం

సమాచారాన్ని క్షణాల్లో రైతులకు చేరవేస్తుండడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎలా నమోదు చేసుకోవాలంటే..

వ్యవసాయశాఖ రూపొందించిన వాట్సాప్ గ్రూప్‌లో తొలి విడతలో అధికారులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక ప్రతిభావంతులను చేర్చారు. తాజాగా రైతులను చేర్చాలని ఆదేశాలు రావడంతో ఆసక్తి ఉన్న రైతులను నమోదు చేస్తున్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతు వాట్సాప్ గ్రూప్‌లో చేరవచ్చు. దీం తో గ్రూప్‌లో విత్తన దశ నుంచి పంట చేతికొచ్చే వరకు పూర్తి సమాచారం రైతన్నకు చేరుతుంది. సమాచారం కూడా తెలుగులో ఉండటంతో అం తగా చదువుకోలేని వారికి సులువుగా అర్థమవుతుం ది. అలాగే వ్యవసాయశాఖ అధికారిక సమాచారం సైతం అందుబాటులో ఉంటుంది. ఆసక్తి గల రైతులు వాట్సాప్ గ్రూప్‌లో చేరాలనుకుంటే సంబం ధిత ఏఈఓ లేదా వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది. రైతులు తమ పంట లకు సోకిన తెగుళ్లు, పురుగుల ఫొటోలు లేదా సమ స్యను గ్రూప్‌లో షేర్ చేస్తే చాలు నిపుణులు వెంటనే సమాధానం ఇస్తారు. దీంతో తక్కువ సమయంలో ఎక్కువ మంది రైతులకు ఉపయోగపడే విధంగా సమాచారం చేరవేయడానికి గ్రూప్ ద్వారా వీలు పడుతుంది.

తక్షణమే పరిష్కారం



రైతులకు సాంకేతిక పరిజ్ఞాన్ని నేరుగా అం దించడం వ్యవసాయ శాఖ ప్రధాన ఉద్దేశం. సరైనా సమాచారం లేక పోవడంతో రైతన్నలు నష్టపోతున్నారు. అదే ఈ ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా రైతులు ఒక క్లిక్‌తోనే శాస్త్రవేత్తలు, నిపుణుల సలహాలు పొందవచ్చు. అలాగే సమ స్యకు తక్షణమే పరిష్కారం దొరుకుతుంది. దీం తో పంటలలో అధిక దిగుబడి సాధించి నష్ట పోకుండా లాభాలు గడించవచ్చు.

– రామకృష్ణ, ఏడీఏ, కోస్గి

నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ట్రైయినీ కలెక్టర్

మద్దూరు: మండలంలో స్థానిక సంస్థల(జెడ్పీటీసీ, ఎంపీటీసీ) నామినేషన్ల ప్రక్రియన ట్రైయినీ కలెక్టర్ ప్రణయ్‌కుమార్ పరిశీలించారు. మద్దూరు ఎం పీడీఓ కార్యలయంలో జెడ్పీటీసీ నామినేషన్ సెం టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రహ్మతుద్దీన్ మాట్లాడుతూ 10 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కోసం నాలుగు క్లస్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దమ్‌గాన్‌పూర్ క్లస్ట ర్‌లో దమ్‌గాన్‌పూర్, ఖాజీపూర్ ఎంపీటీసీ స్థానాలకు, పల్లెర్లలో నందిపాడ్, పల్లెర్ల, చింతల్ దిన్నె, దోరేపల్లిలో దోరేపల్లి, హన్మనాయక్‌తండా, మోమినాపూర్‌లో మోమినాపూర్, పెదిరిపాడ్, అప్పిరెడ్డిపల్లి స్థానాలకు నామినేషన్లు స్వీకరించ నున్నట్లు తెలిపారు. గురువారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్‌ఓ శంకర్‌నాయక్, ఎంపీఓ రామన్న, తహసీల్దార్ మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

ధన్వాడ: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యా లయం వద్ద ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భం గా ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కలిసి పలు వివరాలు సేకరించారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ధన్వాడ ఒకటవ ఎంపీటీసీ స్థానానికి నరేందర్‌గౌడ్, రెండవ ఎంపీటీసీ స్థానం నుంచి గుంజనులు మల్లేష్, రామ కృష్టాయిపల్లి ఎంపీటీసీ స్థానానికి రాములు కాం గ్రెస్ పార్టీ తరపున గురువారం నామినేషన్ దాఖలు చేశారు. జెడ్పీటీసీకి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.



నామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ట్రైయినీ కలెక్టర్ ప్రణయ్ కుమార్

దామరగిద్ద: మండలంలోని దామరగిద్ద–1 ఎంపీ టీసీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున మధు సూదన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశాడు. మం డలంలోని మిగిలిని ఏ ఎంపీటీసీ స్థానానికి నామినేషన్లు దాఖలు కాలేదని ఎంపీడీఓ సాయిలక్ష్మి తెలిపారు.

ఒక్క నామినేషన్ దాఖలు కాలేదు

మరికల్: మండలంలో 11 ఎంపీటీసీ సభ్యులకు గాను గురువారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఉదయం 10.30 నుంచి నామినేషన్ కేం ద్రాల దగ్గర కూర్చున అధికారులు నామినేషన్ పత్రాల కోసం ఎదురుచూశారు. తీరా హైకోర్టు బీసీ రిజర్వేషన్‌పై స్టే ఇచ్చిన తర్వాత తీలేర్ నామినేషన్ కేంద్రంలో ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ వేయ డానికి పలువురు అభ్యర్థులు రాగా నామినేషన్ తీసుకోకుండా వెనక్కి పంపించారు. దీంతో అభ్యర్థులు నిరుత్సాహంగా వెనుదిరిగారు.

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

నర్వ: బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బం గ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం నర్వలో ఆయన మాట్లాడుతూ.. గత 22 నెలలుగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడా ల్సిన ముఖ్యమంత్రి గల్లీలో కొట్లాడుతూ.. డ్రామా చేస్తున్నారని దుయ్యబట్టారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం చట్టబద్ధత కోసం కేంద్రాన్ని కోరాల్సిన ప్రభుత్వం తెలివిగా బీసీలను పక్కదోవ పట్టించార న్నారు. బీసీలపై నిజంగా చిత్తశుద్ధి, ప్రేమ ఉంటే బీసీ బిడ్డను ముఖ్యమంత్రి చేయాలని, 8 మంది బీసీలను మంత్రులను చేయాలన్నారు. జీఓ ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసి స్థానిక ఎన్నికలపై ఆడుతున్న డ్రామాలను ఇక ఆపాలన్నారు. పార్ల మెంటులో చట్టం చేయించి షెడ్యూల్–9లో చేర్చి న్యాయం చేయాలని హితవు పలికారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలల్లో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)పై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తిరుమల్ రావు మాట్లాడుతూ.. సమాచార హక్కుచట్టం 2005 (ఆర్టీఐ) అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే ఒక చట్ట మన్నారు. అక్టోబర్ 12, 2005 నుంచి దేశవ్యాప్తం గా అమలుల్లోకి వచ్చిందన్నారు. ఈ చట్టంతో ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదా రీతనాన్ని పెంచడం, అవినీతిని అరికట్టడం, పౌరులకు సాధికారత కల్పించడం వంటి లక్ష్యాలతో రూపొందించామన్నారు. పౌరులు సమాచారాన్ని కోరవచ్చని, అధికారులు దానిని సకాలంలో అందించాలి అనే అంశాలపై విద్యా ర్థులకు వివరించారు. సమావేశంలో అధ్యాపక బృం దం వెంకట్‌రెడ్డి, బాలనాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ తిరుమల్‌రావు

జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

నారాయణపేట: మద్దూరు మండలం బొ డమర్రిగడ్డ తండాకు చెందిన రమేష్ నాయక్ సూసైడ్ నోట్ రాసి అదృశ్యమైన ఘటనపై బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు. రమేష్ నాయక్ కనిపించకుండా పోయి నేటికి 16 రోజుల కావొస్తున్నా అధికారులు స్పందిం చడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రమేష్ నాయక్ ఆచూకీ తక్షణమే వెలికితీయాలని, నిం దితులు తాజుద్దీన్, యాసిన్‌ను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు, జిహాదీల అరాచకాలకు ప్రభుత్వం సమా ధానం చెప్పాలని కోరారు. గిరిజనులకు న్యాయం కోసం బీజేపీ ఎస్టీ మోర్చా నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

కొత్తపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్య ర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి కార్యకర్తలకు పిలు పునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఓ సైనికు డిగా పనిచేయాలని అలాగే కాంగ్రెస్ ఇస్తానన్న హమీలను బాకీ కార్డు ద్వారా ప్రజలకు వివరిం చాలని సూచించారు. ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులే పోటీలో నిలవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న నాయకులు

ఆర్‌ఎస్‌ఎస్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం

నారాయణపేట: ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 11న శని వారం జరిగే ఆర్‌ఎస్‌ఎస్ పద సంచలన కార్య క్రమంలో పట్టణంలోని ముదిరాజులంతా పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ ముదిరాజ్ సంఘం సూచించింది. గురువారం సమావేశం నిర్వహించిన నాయకులు కార్య క్రమం విజయవంతంపై చర్చించారు. సమావే శంలో జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగ రాజు, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు పల్లా వెంకటరాములు, ప్రధాన కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పాలి

నర్వ: విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే చదవ డం, రాయడం నేర్పించాలని పెద్దకడ్మూర్ క్లస్టర్ జీహెచ్‌ఎం భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం కల్వాల్, సీపూర్ ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠ శాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం వండే పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని తాజా కూరగాయలతో వంట వండాలని నిర్వాహకులను సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ నర్సింములు, హెచ్‌ఎంలు మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎం భాగ్యలక్ష్మి

కాన్షీరాం సేవలు మరవలేం

మక్తల్: బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి నాయకులు ఘన నివాళి అర్పించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ ఆధ్వర్యంలో కాన్షీరామ్ చిత్రపటానికి నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. దళితుల అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని వక్తలు తెలిపారు. కార్యక్రమంలో బండారి చంద్రశేఖర్, నర్సింహ, మక్తల్ ఇంఛార్జి పాలెం వెంకటయ్య, పరుశరాం, మల్లికార్జున, కృష్ణ, మారెప్ప, కట్టనర్సింహ తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

సమస్యల పరిష్కారమే 'తపస్' లక్ష్యం

ఊట్కూర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారా నికి తపస్ సంఘం ముందుంటుందని సంఘం జిల్లా సమన్వయ కర్త నర్సింగప్ప అన్నారు. గురువారం పట్టణంలోని ఉపాధ్యాయులకు తపస్ సంఘం ఆధ్వర్యంలో సర్వీస్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్ ప్రిం ట్ చేయిండంతో పాటు వ్రాయించి ఇవ్వడం జరిగిం దన్నారు. ఉపాధ్యాయులు స్వేచ్ఛగా బోధించడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందేలా తపస్ సంఘం కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మం డల అధ్యక్షుడు కృష్ణ, కిరణ్, గోపాల్, నర్సిం ములు, శ్రీధర్, రవళిక, శివాని పాల్గొన్నారు.



సర్వీస్ బుక్స్ అందిస్తున్న సంఘం నాయకులు

చిరువ్యాపారులకు బ్యాంకు రుణాలు

అమరచింత: కేంద్రప్రభుత్వం చిరువ్యాపారు లకు బ్యాంకు ద్వారా వ్యాపారం చేసుకునేం దుకు ఆత్మనిర్భర్ పథకం నుంచి రుణాలను అందిస్తున్నదని చిరువ్యాపారులు సద్వి నియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజ్, మెప్మా కో ఆర్డినేటర్ యువరాజ్ కోరారు. మున్సిపల్ సమావేశహాలులో గురు వారం నిర్వహించిన లోకకల్యాణ మేళాలో చిరువ్యాపారులతో పాటు పట్టణ మహిళ సమాఖ్య సభ్యులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ ద్వారా కొత్తగా చిరువ్యా పారుల కోసం మొదటివిడతగా రూ.15వేల రుణాన్ని అందిస్తున్నదన్నారు. రెండోప ర్యాయం రూ.25వేలు, మూడో పర్యాయం రూ.50 వేలను బ్యాంకుద్వారా అందిస్తుందని వీటికి గతంలో మాదిరిగా జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గతంలో చిరువ్యాపా రులకు రుణం ఇచ్చే సమయంలో జీఎస్టీకి సం బంధించిన డబ్బులను ముందే వసూలు చేసు కునే వారన్నారు. వీటితోపాటు ఐదుగురు చిరు వ్యాపారులు గ్రూప్‌గా ఏర్పడితే అలాంటి వారికి వ్యాపారం నిమిత్తం రూ.3 లక్షలు రుణం గా ఇస్తుందన్నారు. గ్రూప్‌ల తయారీలో ఆర్ పీలు చొరవ చూపాలని సూచించారు. కార్యక్ర మంలో మెప్మా ఆర్పీలతో పాటు మహిళసమా ఖ్య సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు

ఆత్మకూర్: మండలంలోని మూలమల్ల గ్రామంలో పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం వేలాదిమంది భక్తుల సమక్షంలో స్వామి రథోత్సవాన్ని కనులపం డువగా నిర్వహించారు. అలాగే స్వామివారి ఊరే గింపులో భజనమండలి ఆధ్వర్యంలో కీర్తనలు ఆల పించారు, ప్రత్యేక పూజలు, మహామంగళ హారతి, ప్రసాద వితరణ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సుదూరప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. కార్యక్రమంలో అర్చకులు గిరిధర్ జోషి, శ్రీధర్‌జోషి, నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు వేర్వేరుగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యేను శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మూలమల్లలో పాండురంగస్వామి రథోత్సవం

కోర్టు తీర్పు బాధాకరం

కోస్గి రూరల్: బీసీ కులాలకు సంబంధించిన 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం స్టే విధించడం బాధాకరమని ఉమ్మడి పాలమూర్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లకు అన్ని విధాల వెనకబడిన బీసీ కులాల వారు అర్హులన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్లపై కొందరు అగ్రవర్ణ నాయకులు కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం దారుణమ న్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం తాలుకా అధ్య క్షుడు బస్వరాజ్ , బాలకృష్ణ, వెంకటేష్, కాశి, రమేష్ తదితరులు ఉన్నారు.



చెరుకు పంటకు మద్దతు ధర ప్రకటించాలి

అమరచింత: టన్ను చెరుకుకు కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు మద్దతు ధర ప్రకటించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం మండల చెరుకు రైతులతో కలిసి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర క్వింటా లుకు రూ.8150 ఇస్తున్నదని, పత్తికి ఇస్తున్న మద్దతు ధర ప్రకారం చెరుకు పంటకు సైతం ఇవ్వా లన్నారు. కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతుల నుంచి చెరుకును ఫ్యాక్టరీకి తరలించిన 14 రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాల న్నారు. ఈనెల 11న ఆత్మకూర్‌లోని మార్కెట్ యార్డులో ఆత్మకూర్ జోన్ చెరుకు రైతుల సమా వేశం నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి అమర చింత, ఆత్మకూర్ మండలాల చెరుకు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి జి.రవి, యువరాజు, డేవిడ్, విజయ్, శేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రమాదం అంచున కల్వర్టులు



ఈశ్వర్ మందిర్ సమీపంలో ధ్వంసమైన కల్వర్టు

ఊట్కూరు: మండలంలోని పలు కల్వర్టులు ప్రమా దకరంగా తయారైనా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ఈశ్వర్‌మందిర్, వెంకటేశ్వరనగర్, పాతపేట హను మాన్ మందిర్ దగ్గర మురుగు కాల్వలపై ఏర్పాటు చేసిన కల్వర్టులు ధ్వంసమై ప్రమాదకరంగా మారడంతో రాత్రి వేళలో వాహనదారులు గుర్తించ కుండా వస్తుండడంతో ప్రమాదానికి గురవుతున్నా రన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వ ర్టులకు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

చే గువేరాకు ఘన నివాళి

అమరచింత: గెరిల్లా పోరాటయోధుడు చే గువేరా ఆశయాలను కొనసాగించేందుకు నేటితరం యువ కులు ముందుకు రావాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్య దర్శి కుతుబ్ కోరారు. చేగువేరా వర్ధంతిని పుర స్కరించుకుని గురువారం మండలంలోని కొం కన్వానిపల్లేలో చేగువేరా వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశం లో యువత నిర్వీర్యం అవుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి చూపడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు.

రోడ్డుకు మరమ్మతు చేయాలి

దేవరకద్ర: మున్సిపాలిటీలోని మల్లెల పాపయ్యకుం టపై ఉన్న రహదారికి మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని దళితవాడ నుంచి అండ ర్‌పాస్ ద్వారా మల్లెల పాపయ్యకుంట రహదారిపై నుంచి అమ్మాపూర్ బీటీ రోడ్డుకు నిత్యం ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు, ద్విచక్రవాహనాలు తిరుగుతుం టాయి. చాలామందికి అనువుగా ఉన్న ఈ రోడ్డు వర్షాల కారణంగా గుంతలు పడి అధ్వాన్నంగా మారింది. అలాగే రోడ్డుకు రెండు వైపులా ఏపుగా పెరి గిన ముళ్ల చెట్లతో ఇబ్బందులు తప్పడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా మార్చి అలాగే చెట్లు తొలగించి రోడ్డును వెడల్పు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

డాక్యుమెంట్ పోయినది

[illegible] R/o ఇ.నం: 2-4-65, [illegible] నారాయణపేట మం & జిల్లా. [illegible] సర్వే నం. 161, 152, 154/AA లోని ప్లాట్ నం. 27ను [illegible] డీడ్ నం. 5107/2018, SRO నారాయణపేట్. ఈ డాక్యుమెంట్ సెప్టెంబర్ 2025 లో పోగొట్టుకున్నను [illegible] ఎవరికైనా దొరికితే ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించండి.

93473 16867

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1063
నారాయణపేట - జి. వెంకటేష్ గౌడ్ - 96666 52077
మక్తల్ - మల్లేష్ - 83099 46853
కోస్గి - కె. రమేష్ - 99486 98552

సాక్షి – పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

సయ్యద్ జావిద్ అలి : 90109 62007